


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 29 జనవరి 2026







సమయ పాలన పాటించని సచివాలయ సిబ్బంది

పట్టణాలలో నివాసం.. పల్లెలో విధులు

ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజల పడిగాపులు

పిజిఆర్ఎస్ నిర్వహించని ప్రభుత్వ అధికార్లు

2లో..





# ఐరాలలో... అందుబాటులో లేని అధికారులు...

**ఐరాల (మేజర్ న్యూస్)** గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వివిధ శాఖ అధికార్లు అందుబాటులో ఉండి ప్రజలు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికి జిల్లాప్రభుత్వ ఉన్నత స్థాయి అధికార్లు పర్యవేక్షణ కరువైనందున చిత్తూరు జిల్లా ఐరాల మండలం కేంద్రంలో వివిధ శాఖల లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికార్లు, సచివాలయ సిబ్బంది అందుబాటులో లేరని మండలంలోని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా ప్రతి సోమవారం పలు శాఖ లలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంనిర్వహించి ప్రజలు నుంచి ఫిర్యాదులను అధికార్లు స్వీకరించి ప్రజలు సమస్యలు పరిష్కరించాలని దృఢ కల్పంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.అయిన మండల కేంద్రంలో వివిధ శాఖల లో విధులు నిర్వహిస్తున్న అధికార్లు, సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రజలకు అందుబాటుకో లేకుండా పట్టణాలలో నివాసాలు ఉంటూ సమయ పాలన పాటించడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఈవీఎం ప్రభుత్వం అని నగరిలో సీఎం సభ ద్వారానే

# అర్థమైంది

### ప్రజల సమస్యలపై కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం..

### మాజీ మంత్రి ఆర్.కే. రోజా

**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఏ.జీ.ఎస్ కళ్యాణ మండపం నగరి చిత్తూరు జిల్లా ఏ.జీ.ఎస్ కళ్యాణ మండపంలో నగరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఘనంగా ప్రారంభమైంది. ఈ సమావేశానికి మాజీ మంత్రి ఆర్.కే. రోజా అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప, నగరి నియోజకవర్గ పరిశీలకులు రాహుల్ రెడ్డితో పాటు నగరి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్.కే. రోజా మాట్లాడుతూ , ప్రజల నుంచి వచ్చిన ప్రభుత్వం కాదు, ఇది ఈవీఎం ప్రభుత్వం అని మొన్న నగరిలో జరిగిన సీఎం సభ ద్వారానే అర్థమైందని మిగతా 2లో..



### 323 అసిస్టెంట్ కోచ్ పోస్టులకు

# నోటిఫికేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** కేంద్ర యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా 26 క్రీడా విభాగాలలో 323 అసిస్టెంట్ కోచ్ (రెగ్యులర్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన క్రీడాకారులు, కోచ్‌లు ఈ నియామకాలకు సంబంధించి ఫిబ్రవరి 15 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను **www.sportsauthorityofindia.nic.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. అర్హతలు ఎంపిక విధానం పూర్తి వివరాలు వెబ్సైట్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని అర్హత కలిగిన క్రీడాకారులు, కోచ్‌లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



### జాతీయస్థాయి క్రీడల పోటీలలో మెరిసిన

# చిట్టమూరు చిన్నారి ధువాని

వివరాలు 8లో

### స్నూకర్ లో కాంస్యం పథకం కైవసం.. వెల్లువెత్తిన అభినందనలు..

**చిట్టమూరు మేజర్ న్యూస్** సోమవారం హర్యానాలో నిర్వహించిన జాతీయస్థాయి క్రీడల పోటీలలో సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ స్నూకర్ పోటీలలో చిట్టమూరు చిన్నారి కట్టుబోయిన ధువాని ప్రతిభ చాటింది.పోటీల్లో అద్భుతంగా రాణించి కాంస్య పథకాన్ని కైవసం చేసుకుంది.



### అర్జున అవార్డు గ్రహీతకు

# గ్రూప్1 ఉద్యోగం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** అంతర్జాతీయ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత ఎర్రజి జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం మంజూరు శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో గ్రూప్-1 ఉద్యోగంతో పాటు విశాఖపట్నంలో 500 గజాల ఇంటి స్థలం మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 8లో..

### ఘనంగా ప్రారంభమైన

# పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు అత్యంత కీలకం : పలువురు వక్తలు

వివరాలు 8లో..






## ఐరాల మండలంలో..
# అందుబాటులో లేని అధికార్లు..



ఐరాల మండల కేంద్రంలో ని రెవెన్యూశాఖలో తహశీల్దార్, ఉప తహశీల్దార్ , రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్, సర్వేయర్, సివిల్ సప్లై డి టి , సీనియర్ అసిస్టెంట్ ,జూనియర్ అసిస్టెంట్ వంటి అధికార్లు విధులు నిర్వహిస్తూ వేలాది రూపాయలు జీతాలు తీసుకొంటు సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవ హరించడం చేత వివిధారకాల రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాలు, ఇంటి పట్ట రిజిస్టేషన్ కోసం దృవీకరణ పత్రం, రేషన్ కార్డులు, కులము, ఆదాయం,నివాసం ధృవీకరణ పత్రాలు,జనన, మరణ ధ్రవీకరణ పత్రాలు, కోసం ప్రజలు పడిగాపులు కాయక పోవడం గమనార్హం.

మండల ప్రజా పరిషత్ కార్యలంలో మండల అభివృద్ధి అధికారి, సూపర్ డెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ ఆసిస్టెంట్, పంచాయతీ అసిస్టెంట్ ఇంజనీరు,శాశ్వత గృహనిర్మాణ శాఖ అసస్టెంట్ ఇంజనీరు, హోసింగ్ వర్క్ ఇన్స్ స్పెక్టర్లు,ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీరు, ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీరు, ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు, జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ పోగ్రామ్ ఆఫీసర్, జునియర్ ఇంజనీరు,టెక్నికల్ అసిస్టెంట్లు, విధులు నిర్వహిస్తూ పట్టణాలలో నివాసం ఉంటూ సకాలంలో విధులకు హాజరు కావడం లేదని దీనితో ప్రజలు వివిధరకాల సమస్యల పరిష్కారం కార్యాలయాలు చుట్టూ తిరగడం తప్పలేదన్నారు.

విద్యా శాఖ అధికార్లు ప్రతి రోజు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గ్రామాలలో ఉన్న పాఠశాలలను పర్యవేక్షించి ఉపాధ్యాయుల విధులు, విద్యార్థుల చదువులు, మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత తదితర అంశాలపై పరిశీలించాల్సి న అవసరం ఉంది .అయితే ఈ అధికార్లు పట్టణాలలో నివాసం ఉంటూ వారి ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరై ఆఫీసులకే అంకితం అయినట్లు పేరు చెప్పడానికి ఇష్ట పడని కొందరు ఉపాధ్యాయులు చెప్పుతున్నారు.

అటవీశాఖ లో డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ (డి వైఆర్ఓ) ఐరాల, ఐకె రెడ్డి పల్లి, గుండ్ల పల్లి, నాంపల్లి, నాగవాండ్లపల్లి వంటి ఐదుమంది ఫారెస్ట్ బీటు ఆఫీసర్లు ఉన్నారు. పట్టణాలలో నివాసాలు ఉంటూ మొక్కు బడిగా విధులకు హాజరై ఇటుకలు వ్యాపారస్తులు వద్ద,మేకలు యజమానులు, కొయ్యలు మిషన్ల యజమానులు, రైతులు సొంత పట్టా భూమిలో ఉన్న మామిడి చెట్లు కోసుకున్నా, కట్టెల వ్యాపారస్తులను బెదిరించి ఎటువంటి రశీదులు ఇవ్వక నే వేలాది రూపాయలు వసూళ్ళు చేస్తున్నట్లు సమాచారం. అటవీ సంపద దిన దినానికి అంతరించిపోతున్నాయని మండలంలోని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు.

మండల కేంద్రంలో ఉన్న పోలీసు శాఖలో సబ్ ఇన్స్ స్పెక్టర్ ఆఫ్ పోలీసు అధికారి (ఎస్ ఐ) మాత్రం ప్రజ లకు అందుబాటులో ఐరాల పోలీసు క్వార్టర్స్లో ఉండి సమస్యలు పరిష్కరిస్తున్నారు. మండల వ్యవసాయ శాఖ లో మండల వ్యవసాయ శాఖ అధికారి , అసిస్టెంట్ వ్యవసాయ అధికారులతో పాటు అలాగే మండల సమాఖ్య శాఖలో ఏపియం. అధికారి కూడా పట్టణలో నివాసం ఉంటూ ఇష్టం వచ్చినప్పుడు విధులకు హాజరై వేళ్ళు వెల్లుతుండడం సోచనీయం.

ఐరాల మండల కేంద్రంలో, ఉన్న ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, వైద్య అధికారులు మండల ఆరోగ్య విస్తరణ అధికారి,సూపర్ వైజర్, సీనియర్ అసిస్టెంట్ , స్టాఫ్ నర్సులు, నర్సులు సైతం పట్టణాలలో నివాసం ఉంటూ సకాలంలో విధులు కు హాజరుకాకపోవడం చేత గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చిన ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని పలువురు పేదప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాణిపాకం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ స్వాతి సింధురా,వైద్య అధికారిణి డాక్టర్ రాజేశ్వరి లు స్టాఫ్ నర్సులు చిత్తూరు పట్టణం లో నివాసం ఉంటూ మొక్కుబడిగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి విధులకు హాజరై వైద్యం కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి తరలి వస్తున్న వివిధ రకాల వ్యాధి గ్రస్తులను అంటరానివారుగా చూసి వారిని అసభ్య కరంగా మాట్లాడడం మామూలు అయిందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.

పశు వైద్య శాఖలో పశువైద్యా అధికారి పట్టణాలలో నివాసం ఉంటూ సకాలంలో విధులకు హాజరై పశువుల కు సరైన వైద్య సేవలు అందించడం లేదని పలువురు పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిదంగా ఐరాల లో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహం, ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ ఎస్సీ బాలికల వసతి గృహంపై అసిస్టెంట్ సోసియల్ వెల్ఫేర్ ఆఫీసర్ వార్డెన్ లతో కుమ్మకై నెలసరి మామూళ్లు తీసుకొని పట్టించుకోకపోవడం వార్డెన్లు పట్టణాలలో నివాసాలు ఉంటూ స్టాక్ రూమ్ తాళాలు వాచ్ మెన్,కుక్కు, కమాటి వారి చేతుల్లో పెట్ట డం కారణంగా వాచ్ మెన్లు వార్డన్లు అవతారమెత్తి విద్యార్థులకు అసంతృప్తిగా పెట్టి పలు నిత్యావసర సరుకులు స్వాహా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

మండల కేంద్రంలో ఉన్న మండల స్థాయి అధికార్లు అందరూ చిత్తూరు, తిరుపతి వంటి పట్టణాలలో ఉండి సకాలంలో విధులకు హాజరు కాక పోవడం చేత రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం ఉదయం మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) (పిజిఆర్ఎస్) నిర్వహించి ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతగా పరిశీలించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని హెచ్చరిస్తున్న ప్పటికి ఐరాల మండల స్థాయి అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంచేత మండలంలోని పలువురు ప్రజలు చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అర్జీలు సమర్పించడానికి వెళ్ళు తున్నారు. కాబట్టి ఇప్పటికైనా చిత్తూరు జిల్లా కలెక్టర్ గారైనా స్పందించి ఐరాల మండల స్థాయి అధికార్లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకొని ప్రజలు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి న్యాయం చేయాలని ఐరాల మండల ప్రజలు కోరుతున్నారు.

# ఈవీఎం ప్రభుత్వం అని నగరిలో సీఎం సభ ద్వారానే అర్థమైంది

మొదటిపేజీ తరువాయి

తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో నగరి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జరిగిందని, అదే విధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కూడా అభివృద్ధి కొనసాగిందన్నారు. కానీ నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు నగరి నియోజకవర్గానికి చేసింది మాత్రం శూన్యమని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ విదేశాల్లో సంపాదనపై దృష్టి పెట్టారని, నగరి ఎమ్మెల్యే మాత్రం ఇక్కడ ప్రజలపై దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. చేనేత కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి జీవో ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలు చేయలేకపోవడం కూటమి ప్రభుత్వ వైఫల్యమన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలు చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. నగరి నియోజకవర్గంలో చెరుకు రైతులు ఎక్కువగా ఉన్నప్పటికీ షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం రైతుల జీవితాలతో చెలగాటమాడటమేనని అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. “బాబు వస్తే జాబు వస్తుంది” అన్న నినాదం అబద్ధమని, నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ఇచ్చారా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నీ సూపర్ ఫ్లాప్గా మారాయని ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అరాచకాలు పెరిగిపోయాయని, తెలుగుదేశం పార్టీకి భవిష్యత్ లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి సరైన విధంగా తీసుకెళ్లలేకపోయామని ఆత్మవిమర్శ చేశారు. రాబోయే కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో కూటమి పాలనలో అరాచకాలు పెరిగిపోయాయని, 40 వేల మంది మామిడి రైతులకు సంబంధించిన రూ.380 కోట్ల బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్పై సినీ అభిమానం వేరని, ప్రజల నాయకుడు అనేవాడు జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. కార్యకర్తల బలం లేని పార్టీగా జనసేన



మారిందని, ప్యాకేజీలు తీసుకుని ప్రజలకు ఏమీ చేయని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మహిళ హోం మంత్రి ఉన్నా మహిళలకు భద్రత, సంక్షేమం లేకుండా పోయిందని, మహిళలపై అన్యాయం జరిగినా న్యాయం చేయలేకపోతున్నారని ఆరోపించారు. రాష్ట్ర హోం మంత్రిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే కోడూరులో బాధితురాలికి వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిర్వీర్యమైపోయిందని, ప్రశ్నించే గొంతులను అణిచివేస్తూ కూటమి ప్రభుత్వం భయపాలన కొనసాగిస్తోందని మండపడ్డారు. ప్రజా సమస్యలపై మాట్లాడితే అక్రమ కేసులు, బెదిరింపులు పెరిగిపోతున్నాయని ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్లిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం నిలిపివేయడం దుర్మార్గమని విమర్శించారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిజమైన కమిట్ మెంట్తో పనిచేసిన కార్యకర్తలే మన బలమని, పార్టీ పదవులు అనుభవించి పక్క పార్టీలకు వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

# నగరిలో వచ్చే ఎన్నికల్లో ఆర్.కే. రోజానే పోటీ

**భూమన కరుణాకర రెడ్డి ప్రకటన.. భూమన కరుణాకర రెడ్డి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**నగరి, మేజర్ న్యూస్:** నగరిలో వచ్చే ఎన్నికల్లో ఆర్.కే. రోజానే పోటీ చేస్తారని స్పష్టంగా తెలిపారు. ఈ విషయమై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలిసి నేరుగా చర్చించామని వెల్లడించారు. రోజా కి వ్యతిరేకించే వారికి ఇది చెవిలో సీసం పోసినట్టే ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి నాయకురాలిని బలోపేతం చేయడం మన అందరి బాధ్యత అని చెప్పారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు ప్రజలందరికీ తెలుసన్నారు. కేసులకు భయపడే కార్యకర్తలు ఎవరూ లేరని, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త ముందుకు వస్తున్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని మండిపడ్డారు. పరకామణి అబద్ధం, నెయ్యి అబద్ధం, సూపర్ సిక్స్ అబద్ధం అని తీవ్ర విమర్శలు చేశారు.



టీడీపీకి ఉంపుడుగత్తె పత్రికలు, మాధ్యమాలు ఉన్నప్పటికీ, అబద్ధాల మీద నిలబడిన చంద్రబాబు మాటలు ఎల్లకాలం సాగవని అన్నారు. రోజా గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని చెప్పారు. ప్రతి గ్రామంలో 80 మంది సైనికులను సిద్ధం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

## ప్రభుత్వ అవసరాలకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలాలు ఇవ్వండి

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** ఏర్పేడు మండలం ఐఐటీ కాలేజ్ కి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విచ్చేశారు. పాపా నాయుడు పేట కు డబుల్ రోడ్ , గుడిమల్లంకు బై పాస్ రోడ్ కు దారి ఇచ్చిన రైతులకు 3 సెంట్లు ప్లాట్ లు ఇవ్వాలని కోరారు. సమస్యలు విన్నవించగా సానుకూలం స్పందించి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అర్జున్ బాబు, సుబ్రమణ్యం దొరకృష్ణ రోశయ్య ఎంపీటీసీ మునిరాజు పాల్గొన్నారు.



## విద్యార్థి ఆత్మహత్య

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్** తిరుపతి రూరల్ మండలంలోని ఉప్పరపల్లి సమీపంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న వెదురుకుప్పం పాత గుంటకు చెందిన తులసిరెడ్డి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అదుకున్న విద్యార్థి తల్లిదండ్రులు హుటాహుటీన కళాశా లకు చేరుకుని రోడ్డుపై బయిటాయించి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్ది సేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.

## స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దింది నారా చంద్రబాబు నాయుడు

**- తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2019 నుంచి 2024 దాకా గత అధికారంలో ఉన్నటువంటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూర్చున్న చోటే కూర్చుని బటన్ నొక్కుతూ లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని చీకటి అంధకారంలో నెట్టేసి ప్రజలను ఇబ్బంది పెట్టి అప్పులు ఆంధ్రగా మార్చింది వైయస్ జగన్మోహ న్ రెడ్డి ఇది తెలుసుకోవాలి రోజమ్మ అని తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య చెప్పారు రాష్ట్ర అభివృద్ధి కోసం 24 గంటలు 77 సంవత్సరాలు వయసు లో 25 సంవత్సరాల యంగ్ డైనమిక్ లీడర్‌లాగా పనిచేస్తూ ఈ రాష్ట్ర భవి ష్యత్తును రూపుదిద్దాలని దేశ విదేశాలకు వెళ్లి ఎన్నో పెట్టుబడుల లక్ష్యంగా నిద్రాహారాలు లేకుండా పని చేస్తుంటే అప్పులు పాలు చేశాడని ఎద్దేవా చేస్తావా రోజా మీరు ఈ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి సర్వనాశనం చేసిందే కాకుండా ఈరోజు దెయ్యాల వేదాలు వల్లించినట్లు మాట్లాడుతుంటే సరికాదు ఇంకొకసారి ఈ రాష్ట్రం గురించి గానీ మా చంద్రబాబు నాయుడు గురించి గానీ మా లోకేష్ బాబు గురించి గానీ మాట్లాడితే సరి కాదని అన్నారు.

## నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్



**గూడూరు, మేజర్‌న్యూస్** నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను పాఠశాల ఏజీఎం రియాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయసు నుండే చదువుతోపాటు వివిధ రకాల విషయాల పట్ల అవగాహన కల్పించుట కొరకు ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జంక్ ఫుడ్ కాకుండా ఆరోగ్యకరమైనటువంటి ఫుడ్ ను విద్యార్థులకు తెలియజేసి వాటి పట్ల ఉపయోగాలను కూడా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను వివరించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పద్మయ్య అకడమిక్ డీన్ భవాని మరియు సునీల్, ఉపాధ్యాయులు మల్లికార్జున తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళాకారునికి ఆర్థిక సహాయం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** చిల్లకూరు మండలం పల్లమాల గ్రామానికి చెందిన పండరి భజన కళాకారుడు చెందులూరు రమణయ్యకి తోటి కళాకారులు ఆర్థిక సాయం అందచేశారు. బుధవారం ఉదయం పల్లమాల గ్రామానికి వచ్చిన కళాకారులు అనారోగ్యంతో బాధ పడుతున్న రమణయ్యకు కళాకారుల అందరూ కలసి రూ.41200 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులు ఐక్యమత్యంతో సాటి కళాకారుని ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదే విధంగా కళాకారులు కలిసి, మెలసి సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కళాకారులని గుర్తించి కళారంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు టీవీ కృష్ణ దాసు, చీర్ల శ్రీనయ్య, నోసిన రంగయ్య, జి ప్రభాకర్, పి.శ్రీకాంత్, కె.విజయ్ కుమార్, కళ్యాణ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్టూడెంట్ జేఏసీ నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీ స్టూడెంట్ జేఏసీ ఎస్వీయూ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్ నియమించారు. ఈ మేరకు బుధవారం సమావేశం నిర్వహించి ఎస్వీయూ యూనివర్సిటీ అధ్యక్షులుగా నిఖిల్, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా అశోక్, కార్యదర్శులుగా వినోద్, ఉసేన్ బాషాను ప్రకటించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థులు సమస్యల పరిష్కారానికి నూతన అధ్యక్షులు నిఖిల్ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని తెలిపారు.



# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి - ఎస్టీయు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిఆర్ సి అమలు సహా ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని ఎస్టియు యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ పాంప్లెట్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, విద్యా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం స్టేట్ టీచర్స్ యూనియన్ - ఆంధ్రప్రదేశ్ ఎస్టియు చేపట్టనున్న దశలవారీ ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన పాంప్లెట్‌ను బుధవారం శ్రీకాళహస్తిలో విడుదల చేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు వి సుధాకర్ యాదవ్ జిల్లాలో అన్ని మండలాలు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి. పే రివిజన్ కమిషన్ ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 30 – తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన, ఫిబ్రవరి 10 తేదీ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, ఫిబ్రవరి 25 వతేదీ విజయవాడలో రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, ప్రకటించిన తేదీల ప్రకారం ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఎస్టియు హెచ్చరించింది.

## ఓవర్ లోడింగ్ గ్రావెల్ టిప్పర్లపై జరిమాన



**బిఎన్ కండ్రిగ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామానికి సమీపంలో పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ పలు వాహనాలను తనిఖీ చేశారు.ఇందులో భాగంగా బుధవారం సత్యవేడు టు ఊతుకోట మార్గంలో పోతున్న పలు గ్రావెల్ ట్రిప్పర్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో అధిక లోడ్ గ్రావెల్తో పోతున్న ట్రిప్పర్ వాహనాలు, చెల్లుబాటు అయ్యే పర్మిట్ లేకుండా,వాహన పన్ను చెల్లించకుండా రహదారులపై నడుపుతున్న పలు టిప్పర్ వాహనాలపై కేసులు నమోదు చేశారు. సత్యవేడు నుండి తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు గ్రావెల్ రవాణా చేస్తున్న వాహనాలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించినట్లు ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి క చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ తనిఖీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ట్రిప్పర్లకు సంబంధించి రూ. 2,00,000 జరిమానా విధించినట్టు ఆయన చెప్పారు.అందులో అధిక లోడ్ మోస్తున్న వాహనాలపై 1,48,000 ప్రత్యేకంగా వసూలు చేయడం జరిగిందన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు సత్కారం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఉత్తమ అవార్డు గ్రహీత కోదండరామిరెడ్డికి వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షుడు మోహన మురళి బుధవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెదురుకుప్పం పంచాయతీ అభివృద్ధి అధికారిగా అరగొండ కోదండరామిరెడ్డి ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా అవార్డును చిత్తూర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చే ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, జయరాం రాయల్, ముని చంద్రారెడ్డి, జయరామయ్య, చంద్రశేఖర్, గాంధీ, విక్కీ, రాజేంద్ర, వెంకటేష్, లోక, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## మహా శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం..

### చైర్మన్ మధుసూదన్ రెడ్డి

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం పంట్రశీగం గ్రామంలోని వెలసి ఉన్న కామాక్షి సమేత శ్రీ పాండురంగ స్వామి ఆలయం లోని ఫిబ్రవరి 15వ తేదీ న మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి తెలిపారు. వాకాడు మండలం సముద్ర తీర ప్రాంతంలో ప్రాచీన మైన చరిత్ర కలిగిన పంట్రశీగం గ్రామంలోని వెలసివున్న శ్రీ కామాక్షి సమేత శ్రీ పాండురంగ స్వామి ఆలయం ఉత్సవాలను ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ ఆధ్వర్యంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ చైర్మన్ వాసు దేవ రెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు కలిసి ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు, ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ కలిసి మాట్లాడుతూ మహాశివరాత్రి జరిగే ఉత్సవాలను ఎలాంటి ఆటంకం లేకుండా భక్తులకు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు,

## సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్** మండల సరిహద్దు లోగాల కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ములబాగల్ తాలూకా శినిగపల్లి గ్రామంలో జరిగిన సంక్రాంతి వేడుకలలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి నిర్వహకులు ప్రకాష్ రెడ్డి ఆహ్వానం మేరకు అక్కడకు విచ్చేసి పాల్గొన్నారు గ్రామస్థులు ఆయనకు గజమాలతో, హారతులతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం జరిగిన పూజా మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కోలారు ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్,పలమనేరు బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వీ బాలాజీ, బైరెడ్డిపల్లి మండల టీడీపీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, రాష్ట్ర సోషల్ మీడియా ఆర్గనైజర్ అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.



# మెమోలు జారీ చేసిన ఎంపీడీవో

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ మండలంలోని ఐదు మంది సంక్షేమ సహాయకులకు మెమోలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యు.ఎఫ్.ఎస్ , అక్షరాంధ్ర మరియు ఈకేవైసీ సర్వేలను తీసుకొని వచ్చి దీని కారణంగా రాష్ట్రంలోని నలుమూల ప్రాంతాల ప్రజల మనోభావాలను మరియు వారి విద్యార్హతలను బట్టి రాష్ట్ర ప్రభుత్వం తగిన సంక్షేమ ఫలాలను అందించే విధంగా ఈ సర్వేలను రూపొందించారు. తిరుపతి కలెక్టర్ ఆదేశాను ప్రకారం మండలంలోని ప్రతి ఒక్క సచివాలయానికి ఒక నిర్దేశమైన సమయాన్ని నిర్ణయించి ఇందుకు తగిన విధంగా ప్రణాళిక వేసుకొని సర్వేలను సకాలంలో పూర్తి చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు. ఈ ఆదేశానుసారం ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి క్షుణ్ణమైన ఆదేశాలను జారీ చేసి ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి పరిశీలనలు చేస్తున్నారు. కానీ మండలాన్ని వెనకంజి లో ఉంచిన కారణంగా విధుల పట్ల అలసత్వం వహించి ఈ సర్వేలు ప్రారంభించకుండా ముందస్తు అనుమతి తీసుకోకనే విధులకు గైరహాజరైన కారణంగా ఐదు మంది సచివాలయ సంక్షేమ సహాయకులకు బుధవారం నాడు ఎంపీడీవో మెమోలు జారీ చేసి ఉన్నారు , తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకి సమర్పించి ఉన్నారు. దీనికి లిఖితపూర్వకమైన సంజాయిషీ ఇవ్వవలసిందిగా అలా కాని పక్షంలో వారిపైన క్రమశిక్షణ చర్యలు కఠినంగా తీసుకుంటామని ఎంపీడీవో హెచ్చరించారు. కె.సునీల సంక్షేమ సహాయకులు -బాలి రెడ్డి పాలెం, కె.ప్రమీల, సంక్షేమ సహాయకులు -దుగరాజుపట్నం, కే హేమలత, సంక్షేమ సహాయకులు- కల్లూరు, ఎం.ఉదయ్ కుమార్, సంక్షేమ సహాయకులు- కొండాపురం, డి.ఏడుకొండలు సంక్షేమ సహాయకులు- కొండూరు.లకు నోటీసులు జారీ చేయడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం: మార్నింగ్ విత్‌లో ఎమ్మెల్యే విజయశ్రీ






**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని సరసమ్మ కట్ట, సాయినగర్, ప్రాంతాలను మార్నింగ్ విత్ కార్యక్రమాల్లో భాగంగా 'బుదవారం సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజి, పారిశుధ్యం, మౌలిక వసతులు సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసు కొని ఆయా ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సంబందించిన అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా సరసమ్మ కట్ట ప్రాంతంలో ఉన్న పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం సరస్వమ్మ కట్ట ప్రాంతంలో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమీషనర్ కె. చిన్నయ్య, సూళ్లూరుపేట ఏ యం సి ఛైర్మెన్ ఆకుతోట రమేష్, శ్రీనివాసులు, అలీబాయ్, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** గుంటూరుకు చెందిన ఏఎస్ఆర్ కన్వెన్షన్ సంస్థ బుధవారం ఉదయం టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ. 10 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.





## శ్రీవారి సేవలో ధనుష్

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తమిళ ప్రముఖ సినీ కథానాయకుడు ధనుష్ దర్శించుకున్నారు. బుధవారం ఉదయం తోమాల సేవలో కుమారులు యాత్ర రాజ్, లింగరాజ్ లతో కలసి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా...ఆలయ అధికారులు పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో ఫిబ్రవరి 1వ తేదిన జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలలో జరిగే అతి ముఖ్యమైన తీర్థ ఉత్సవాలలో ఒకటైన రామకృష్ణతీర్థ ముక్కోటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం షామియానా, రేడియో బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ప్రకటనలు, డిస్?ప్లే బోర్డులు ఏర్పాటు





చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. టీటీడీ భద్రతాసిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం భద్రత, అన్నప్రసాదం, తాగునీరు, వైద్యం, ఆరోగ్యం, అటవీ విభాగాల ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. పాపవినాశనం వద్ద భక్తులకు అన్నప్రసాదం పంపిణీకి అవసరమైన శ్రీవారి సేవకులను నియమించాలని కోరారు. అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న యాత్రికులను, చిన్న పిల్లలను అనుమతించబోమని తెలియజేశారు. పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతించాలని చెప్పారు. భక్తులకు అత్యవసర పరిస్థితిలో చికిత్స అందించేందుకు రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ వాహనాలు, ద్విచక్ర వాహనాలను ఫిబ్రవరి 1వ తేదిన పాపవినాశనానికి అనుమతించని కారణంగా గోగర్భం డ్యామ్ పాయింట్ నుండి పాపవినాశనం వరకు యాత్రికులను తరలించేందుకు ఏపీఎస్ఆర్టీసీ నుండి బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను ఈ తీర్థానికి అనుమతించనున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థి మృతి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా,నారాయణవనం మండలం సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (ఈఈఈ )మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థి ప్రదీప్ రామ్ (20) శ్రీకృష్ణ హాస్టల్ లో ఉంటున్నాడు,కర్నూలు జిల్లా, పత్తికొండ కు చెందిన విద్యార్థి శ్రీకృష్ణ హాస్టల్ లో



ఉంటూ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్నాడు శ్రీకృష్ణ హాస్టల్ లో ఉరివేసుకొని మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఆత్మహత్యకు గల కారణాలపై నారాయణ వనం ఎస్సై శ్రీనివాసులు. విచారిస్తున్నారు.

# కన్నుల పండువగా మహారథ ప్రతిష్ఠ, కుంభాభిషేకం

### సురుటుపల్లి ఆలయంలో ఆధ్యాత్మికమైన చారిత్రక ఘట్టం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామిఆలయంలో ఆధ్యాత్మికమైన చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రదోష క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన ఆలయ ప్రాంగణంలో బుధవారం కన్నుల పండువగా మహారథ ప్రతిష్ఠ, కుంభాభిషేకం జరిగింది. ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో కార్యనిర్వణాధికారి లత పర్యవేక్షణలో నూతనంగా తయారు చేసిన మహారథానికి ప్రతిష్ఠతో పాటు కుంభాభిషేకం వైభవ్వేతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాడవీధుల సిమెంటు రోడ్డు నిర్మాణానికి విరాళం అందించిన దాతలు టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి దంపతులు,పిచ్చాటూరు. కు మునిశేఖర్ నాయుడు, అలాగే మహారథ తయారీకి,షెడ్డు నిర్మాణానికి విరాళం అందించిన శ్రీకాళహస్తి బింగిమల్లసుగుణ, బింగిమళ్ళ సురేష్ దంపతులు హాజరయ్యారు. వేలాది మంది భక్తుల ఓం నమశ్శివాయ శివ పంచాక్షరి మార్మ్రోగుతుండగా మంగళ వాయిద్యాలు మధ్య మహారథ కలసానికి రిత్వికులు వివిధ పరిమళ పుష్పాలతో విశేష పూజలు జరిపి కుంభాభిషేకం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మనాభ రాజు ఆధ్వర్యంలో దాతలు కూరపాటి శంకర్ రెడ్డి, ముని శేఖర్ నాయుడు,మహారథ దాత బింగిమల్ల సుగుణ,బింగిమల్ల సురేష్ దంపతులకు ఆలయ మర్యాదలతో కండువా కప్పి అర్చకులు ఆశీర్వదించారు. క్రమంలోనే నిత్య అన్నదాన భవనంలో భక్తులందరికీ అన్న ప్రసాదంవడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నెల్సన్ మండేల, హేమంత్ కుమార్,నాగ భూషణమ్మ, మాజీ ఆలయ చైర్మన్లు ఏవీఎం బాలాజీ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రాలకు మూలం ఆగమం : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శాస్త్రాలకు మూలం ఆగమశాస్త్రమేనని, వందల వృత్తుల వారు దేవాలయాలపై ఆధారపడి జీవిస్తున్నారనీ వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి అన్నారు. ఎస్వీ వేదిక్ వర్సిటీలో ఏడు రోజుల పాటు జరిగే శిల్ప శాస్త్ర వర్క్ షాప్ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన అకడమిక్ డీన్ గోలి సుబ్రమణ్య శర్మతో పాటు పలువురు పండితులతో కలసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాలు, విద్యాలయాలు, మాతృగర్భం వంటివి సంస్కార కేంద్రాలని తెలిపారు. ఆగమములో చెప్పబడిన శిల్ప సంబంధమైనటువంటి విషయాలను శిల్పశాస్త్ర సహాయంతో వారం రోజుల పాటు జరిగే కార్యాశాల ద్వారా తెలుసుకుని జ్ఞానాన్ని పొంది సమాజానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. డీన్ గోలి సుబ్రహ్మణ్యం విద్యార్థులకు శిల్ప శాస్త్రానికి, ఆగమ శాస్త్రానికి మధ్య వ్యత్యాసం, విగ్రహ, ఆలయ నిర్మాణాలలో పనులు చేపట్టవలసిన విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆగమ అధ్యాపకులు, డీన్ డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ నీలకంఠం, రామకృష్ణ, భరతశేఖరాచార్యులు, కార్తికేయన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నెయ్యి కల్తీ చేయలేదు అని ప్రమాణం చేయగలరా

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల స్వామి వారి ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ చేయలేదని, స్వామి వారికి ద్రోహం చేయలేదని నాటి ముఖ్యమంత్రి, నాటి తితిదే అధ్యక్షులు, వైకాపా నాయకులు ప్రమాణం చేయగలరా అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రశ్నించారు. బుధవారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నెయ్యిలో కల్తీ జరిగిందని, పాలే లేకుండా నెయ్యి తయారు చేశారని దర్యాప్తు సంస్థ సిట్ నిగ్గు తేల్చిన విషయమై వైకాపా నాయకులు ఏం సమాధానం చెప్తారన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కల్తీ లడ్డు వ్యవహారంపై అనుమానాలు వ్యక్తం చేశామని, నేడు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తు సంస్థ



ఇదే విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ఏ తప్పు చేయలేనప్పుడు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు పరిగిలేడుతారన్నారు. కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి లడ్డూల కోసం వినియోగించారని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయటమే అన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా.. అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డులు, ఇతర ప్రసాదాలు తయారుచేసి మహా పాపం చేశారన్నారు. పరకామణిలో జరిగింది చిన్న కేసే కదా అని వెనుకేసుకొచ్చారని, పట్టు లేకుండా పట్టు వస్త్రాలు ఇచ్చి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాల పైన అనేక దాడులు చేశారని, హిందూ మతం పైన దాడులు పెరిగాయని ఆరోపించారు. ఇప్పటికైనా కల్తీ గాళ్ళు తప్పు తెలుసుకొని స్వామివారిని క్షమాపణలు కోరాలన్నారు.

# అన్నా కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** అన్న కాంటీన్లను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ముత్యాలరెడ్డి పల్లి వద్ద గల అన్న కాంటీన్ ను కమిషనర్ తనిఖీ చేశారు. ఎన్ని టోకెన్లు ఇచ్చారు, ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆహార పదార్థాలను నాణ్యతతో, నిర్ణిత సమయంలో పంపిణీ చేయాలని తెలిపారు. శుభ్రమైన త్రాగునీరు అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు వృధా చేయకుండా తగినంత మాత్రమే తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క టోకెన్ మాత్రమే ఇవ్వాలని సూచించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, తదితరులు ఉన్నారు.



# శ్రీకాళహస్తిలో అనుబంధ ఆలయాలు కమిటీలు ఎంపిక, ఆలయాలు అభివృద్ధికి కృషి చేయాలి : బొజ్జల పిలుపు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అనుబంధ ఆలయాలకు పాలక మండలి సభ్యులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నియమించారు. భక్తుల సౌకర్యార్థం మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం పలు అనుబంధ దేవస్థానం లకు నూతన అధ్యక్షులు, పాలకమండలి సభ్యులను నియమించడం జరిగింది. ముత్యాలమ్మ దేవస్థానం బి. రేణుక దేవి ఛైర్మన్, అర్ధనారీశ్వర స్వామి దేవస్థానం: సునీత ఛైర్మన్, బంగారమ్మ దేవస్థానం బొల్లిన సోమశేఖర్ అధ్యక్షులు, కుమార స్వామి దేవస్థానం: ఎన్. సుబ్రహ్మణ్యం బుజ్జి ఛైర్మన్, చక్రేశ్వర స్వామి దేవస్థానం: ఎస్. హరిబాబు ఛైర్మన్. ధర్మరాజ స్వామి దేవస్థానం: ఎం.ఎస్. రెడ్డి ఛైర్మన్. దుర్గమ్మ దేవస్థానం: హేమంత్ రాయల్ ఛైర్మన్. వరదరాజుల స్వామి దేవస్థానం: అద్దంకి పి. భాగ్యలక్ష్మి ఛైర్మన్. వాళ్లకి మండలి సభ్యులుగా నియమితులైన ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేసి, ఆలయాలు వైభవాన్ని పెంచాలని ఎమ్మెల్యే తెలిపారు. పదవులు పొందిన నాయకులకు, కార్యకర్తలకు నా అభినందనలు. మనందరం కలిసి శ్రీకాళహస్తిని ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుదాం అని తెలిపారు.



# రిజిస్ట్రేషన్ చార్జీల వసూళ్ళలో డీలర్లు పారదర్శకంగా ఉండండి

**- జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మోటార్ వాహన డీలర్లు రవాణా రవానేతర వాహనాల సంబంధిత డీలర్లతో స్థానిక రవాణా శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తున్న రియల్ టైం గవర్నెన్స్ ద్వారా రవాణా శాఖలో వాహదారుల సేవల పై సమీక్ష జరిపింది. తదనుగుణంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వాహన కొనుగోలుదారుల నుండి ప్రభుత్వానికి చెల్లించవలసిన నిర్దేశిత రుసుం కంటే అధికంగా వసూలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సమీక్షిస్తున్న ఆర్‌టిజిఎస్ ద్వారా వెల్లడి అవుతోందని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ వాహన డీలర్ల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో హెచ్చరించారు. వాహన కొనుగోలుదారులతో సరైన ప్రవర్తన నియమావళితో మెలగాలని తెలిపారు. ప్రతి ఒక్క డీలర్ కూడా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించవలసిన రిజిస్ట్రేషన్ చార్జీల పట్టిక ప్రదర్శించవలసి ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వం కోరుకున్న పారదర్శకత మార్గంలో వాహన కొనుగోలుదారులకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, స్వర్ణ లత పరిపాలన అధికారులు విజయ్ కుమార్, విజయ ప్రశాంతి పాల్గొన్నారు.



# మోసపూరిత ప్రకటనలపై యువత అప్రమత్తంగా ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మోసపూరిత వ్యాపార ప్రకటనలపై యువత అప్రమత్తంగా ఉండి, ఫిర్యాదు చేయాల్సిన బాధ్యత యువతదేనని జాతీయ వినియోగదారుల సమాఖ్య ఛైర్మన్ డాక్టర్ అనంత శర్మసూచించారు. బుధవారం జాతీయ వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏటీఎన్ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వినియోగదారుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అనుచితమైన, సమాజాన్ని తప్పు దోవ పట్టించే మోసపూరిత వ్యాపార ప్రకటనలపై ఫిర్యాదు చేయవలసిన బాధ్యత ముఖ్యంగా యువతదేనని స్పష్టం చేశారు. 2019లో సవరించబడిన వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా వినియోగదారులు తమ ఇంటి నుంచే డిజిటల్ విధానంలో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో వినియోగదారులు దాఖలు చేస్తున్న కేసులు వేగంగా పరిష్కారమవుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ వినియోగదారుల హక్కులపై అవగాహన లోపించడం వల్ల తూనికలు, కొలతలు, ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేసి మోసాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆహార భద్రతశాఖ అధికారి మద్దిలేటి, భారత రథయాత్ర ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ చదలవాడ హరిబాబు, స్టేట్ మునిసిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు కేఎల్ వర్మ, విశ్వం స్కూల్స్ డైరెక్టర్ ఎన్ విశ్వచందన్ రెడ్డి, ఏటీఎన్ జూనియర్, డిగ్రీ కాలేజీ డైరెక్టర్ జి.నరేంద్ర, సీసీఐ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షులు గోవిందరావు, జాతీయ వినియోగదారుల సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సెల్వరాజు, సీసీఐ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు చేకూరి రాజశేఖర్ హాజరయ్యారు.




# ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కైలాసగిరి ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గోపాల్ కృష్ణారెడ్డి బృందావన టైలర్స్ కాలనీ లో 15 సంవత్సరాలుగా ఇల్లులపై మిద్దెలపై 33 కె ఎలక్ట్రిషన్ మెయిన్ లైన్ ఉన్నందున అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మిద్ది మీదకి పిల్లలు ఎక్కిన కరెంటు లైన్ తగలుతాదని బిక్కుబిక్కుమంటూ భయపడుతూ నివసిస్తున్నారు. కాలనీవాసులు ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే 33 కె లైన్ సంబంధిత కరెంటు డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి 33 కె లైన్ ని ప్రజలకు ఇబ్బంది లేకుండా మెయిన్ లైన్ ని మార్చాలని సూచించారు అధికారులు వెంటనే 33 కె లైన్ మార్చగా కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని దుశ్యాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు విజయకుమార్, పి ప్రతాప్ రెడ్డి, రమేష్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య, గోపాల్ రాయల్, మునీంద్ర, నరేష్, రవి మేస్త్రి, వెంకట్, పన్నీరు ఆచారి, మునీంద్ర యాదవ్, శీను, విజయ్ నాయుడు,వి ముని చంద్ర, నాగరాజ్ యాదవ్, కార్తీక్,సుధాకర్, సెల్వ గణేష్, శ్రీలత, దివ్య, మాధవితదితరులు ఎమ్మెల్యే లిబొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# మోడల్ మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం

- 33 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయించిన కేబినేట్
- తొలగిన అడ్డంకులు.... త్వరలో పనుల ప్రారంభం
- రైతన్నలతో పాటు వందల మందికి లభించునున్న ఉపాధి
- మంత్రివర్గ నిర్ణయంపై మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అమర్ ఆనందం వ్యక్తం



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణ సమీపంలోని కేటీల్ ఫామ్ వద్ద అగ్రికల్చర్ ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంపై స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి బుధవారం ఆనందం వ్యక్తం చేశారు. ఆ మేరకు విజయవాడలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రివర్గం ఇక్కడి మోడల్ మార్కెట్ ఏర్పాటుకు 33 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై స్పందిస్తూ ఎమ్మెల్యే మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. పలమనేరు పరిసర ప్రాంత రైతుల అవసరాల దృష్ట్యా పట్టణ సమీపంలో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు 2018లోనే ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. 2019 ఎన్నికల అనంతరం గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ పనులు అడుగైన ముందుకు పడలేదన్నారు. దీంతో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మోడల్ మార్కెట్ ఏర్పాటుపై దృష్టి సారించామన్నారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మార్కెట్ ఏర్పాటుకు పశుసంవర్ధక శాఖకు చెందిన 50 ఎకరాల స్థలం అగ్రికల్చర్ మార్కెట్ శాఖకు కేటాయించాలని ప్రభుత్వానికి అభ్యర్థించడం జరిగింది అన్నారు. అయితే పశు సంవర్ధక శాఖ మంత్రి తో పాటు ఉన్నతాధికారులు దీనిపై రెండు దఫాలు సమావేశం నిర్వహించి 33 ఎకరాలు మాత్రమే కేటాయించేందుకు వీలు ఉంటుందని తెలియజేశారని పేర్కొన్నారు. ఇందులకు గాను ఆ శాఖకు రూ 1.45 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని నిర్ణయించారన్నారు. ఏడాది ఏడాదిన్నర కాలంలో ఈ తంతును పూర్తి చేసి ప్రస్తుతం క్యాబినెట్ ఆమోదం కోసం పంపగా మంత్రివర్గం ఆ స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం చాలా ఆనందకరమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మంత్రివర్గ నిర్ణయంతో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు అన్ని అడ్డంకులు తొలగాయని దీంతో ఇక్కడి రైతన్నల పంటలకు గిట్టుబాటు ధర లభించడమే గాక వందలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వివరించారు. మరోవైపు వ్యాపారస్తులు ఇక్కడి ఉత్పత్తులను చెన్నై- బెంగళూరు తో పాటు ఇతర ముఖ్య నగరాలకు తరలించుకునేందుకు వీలుగా రోడ్డు రవాణా, విదేశాలకు ఎగుమతి చేసేందుకు కుప్పం వద్ద కార్గో సేవలు సైతం అందుబాటులోకి రానున్నాయన్నారు. వీటన్నింటి కారణంగా భవిష్యత్తులో పలమనేరు ప్రాంత రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 72మంది గైర్హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు గత రెండు రోజులుగా జరుగుతన్న ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రశాతంగా జరగుతున్నాయి. బుధవారం రెండవ రోజు జరిగిన పరీక్షలకు 72మంది గైర్హాజరైనట్లు ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 9 కేంద్రాలల్లో జరిగిన ఫస్ట్ఇయర్ ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్స్ పరీక్షలకు 409 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 362మంది హాజరయ్యారని, అలాగే ఇంటర్ సెంకడ్ ఇయర్ ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 348మందికి గాను 323 మంది హాజరయ్యారని తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లుగా కుంభ నాగరాజు, శాంతమ్మ

**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:**



చంద్రగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా యర్రావారిపాలెం మండలం కుంభ నాగరాజు, యర్రావారిపాలెం మాజీ సర్పంచ్ రెడ్డెప్ప సతీమణి శాంతమ్మ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో చంద్రగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా కుంభ నాగరాజు, పసుపులేటి శాంతమ్మ చంద్రగిరి మార్కెట్ ఆవరణం లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు హాజరయ్యారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ లుగా తమకు పదవులు రావడానికి కారణం అయిన ఎమ్మెల్యేకి, తమకు సహకారం అందించిన మండల నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## టాటా ఏసీ ఢీకొని బాలుడి తలకు గాయం

**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సుగాలి మిట్ట గ్రామానికి చెందిన నరేష్ నాయక్ కుమారుడు అన్వేష్(4) బుధవారం తన అవ్వతో కలిసి అంగన్వాడి నుండి వస్తు రోడ్డు దాటుతుండగా మదనపల్లి నుండి చిత్తూరు వైపు వెళ్తున్న టాటా ఏసి ఢీకొనడంతో తలకు బలమైన గాయం అయినది .గమనించిన స్థానికులు హుటా హుటిన పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మండల టిడిపి కార్యాలయంలో ఐటీడీపీ సమావేశం



శాంతిపురం మేజర్ న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బుధవారం శాంతిపురం మండలం మొదటి ఐటీడీపీ సమావేశానికి నిర్వహించినట్టు శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్ తెలిపారు.మండలం లోని 23 గ్రామపంచాయతీ ఐటీడీపీ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు సమావేశంలో పాల్గొన్నారు.కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతీ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీలకు శుభాకాంక్షలు తెలియజేసి వారి యొక్క విధి విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ క్లస్టర్ లు జనార్ధన్ రెడ్డి,చంద్రశేఖర్, జనరల్ సెక్రెటరీ మంజునాథ్,క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్,ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల డైరెక్టర్ శరవణ,ఏపీ మొదలియార్ డైరెక్టర్ వినోద్ కుమార్ మూర్తి, కుప్పం నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు రామ్మూర్తి, శాంతిపురం మండల తెలుగు యువత బాలాజీ, నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ శివ, శాంతిపురం మండల ఐటీడీపీ అధ్యక్షులు మంజునాథ్, జనరల్ సెక్రెటరీ సాగర్ శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాలొన్నారు.



## నాయుడుపేట పట్టణ ఇన్చార్జి సిఐగా సంగమేశ్వర రావు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ఇన్చార్జి సిఐగా రూరల్ సీఐ సంగమేశ్వర రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పట్టణం తోపాటు నాయుడుపేట మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు.అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## అనుమానంతో భార్య గొంతు కోసిన భర్త ఎఫ్ఐఆర్ నమోదు



**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంగళం పంచాయతీ మంగళం గ్రామానికి చెందిన అశోక్ తన భార్య మౌనిక పై అనుమానంతో మంగళవారం రాత్రి 12 గంటల 30 నిమిషాల ప్రాంతంలో కొడవలితో మెడ కోశాదని ,గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారని బాధితురాలు పోలీసులతో వాపోయింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** శారీరక దృఢత్వాన్ని పెంచి, చురుకుదనం ఏకాగ్రత లాంటివి క్రీడల ద్వారా లభిస్తాయని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఆదవరం నాగురయ్య అన్నారు. పట్టణంలోని టంగుటూరి ప్రకాశం పంతులు ప్రాథమిక పాఠశాలలో బుధవారం లక్ష్మీనారాయణ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు వందమంది విద్యార్థులకు క్రికెట్ కిట్స్,క్లిప్పింగ్ కిట్స్ బాల్ బ్యాట్మెంటన్ కిట్స్ రింగ్ బాల్ కిట్స్ వంటి క్రీడా వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ బి సుబ్రహ్మణ్యం,ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ జయరాజు గోపాల్, రోటరీ క్లబ్ సి ఎస్ ఆర్ ప్రెసిడెంట్ ఎం రామచంద్ర రెడ్డి,రొటేరియన్స్ చంద్రశేఖర్,ఏ ప్రమీల దేవి, కుసుమకుమారి,సిహెచ్ శశిధర్, శ్రీనివాసులు,పిడి ఉదయ్ శంకర్, పి హరి బాబు,ముని మోహన, చంద్రారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సముచిత స్థానం కల్పిస్తారన్న నానుడికి మోహన్‌రాజ్ ఒక ఉదాహరణ....చిత్తూరు రూరల్ మండలం పాలూరు గ్రామంలో పార్టీ



జెండాను మోసి అక్కడి నుంచి ప్రారంబమైన ఆయన ప్రస్తానం రెండు దశాబ్దాల తరువాత ముఖ్యమంత్రి చెంతకు చేరింది. మొదటగా చిత్తూరు రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా, పాలూరు సర్పంచ్‌గా, రూరల్ మండల కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా అంచలంచెలుగా ఎదిగిన మోహన్‌రాజ్ పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధినాయకత్వం ఆయనకు జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా మళ్లీ సముచిత స్థానాన్ని కల్పించింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పార్టీకి సేవ చేసే కార్యకర్తలు, వారు చేసిన సేవలను గుర్తిస్తారు తప్ప... ధనికుల పేదలు అనే దానికి ఆయన దగ్గర స్థానం లేదన్న మాటికి ఉదాహరణే మోహన్‌రాజ్. ఆయన నిరంతరం పార్టీకి చేసిన సేవలను గుర్తించి చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా స్థానం కల్పించడంతో పాటు అమరావతిలో ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్లిన ఆయనకు చిరునవ్వుతో స్వాగతం పలికి జిల్లా వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా సముచిత స్థానం కల్పిస్తారన్న ఆశాభావాన్ని మోహన్‌రాజ్ వ్యక్తం చేశారు.

## టిటిడి జెఈఓను సత్కరించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్ :** టిటిడి జేఈవో (విద్య, వైద్యం)గా



నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఏ.శరత్ (ఐఏఎస్)ను బుధవారం స్థానిక ఏడి బిల్డింగ్ లోని ఆయన చాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పాల కుంట శ్రీనివాసులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాజ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి మునేంద్ర నాయక్ మర్యాదపూర్వక కలిసి బొకే,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జేఈవో శరత్ తో పలు అంశాలు చర్చించారు. అందులో ప్రధానంగా టిడిపి విద్యాసంస్థల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేసి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం పాటించాలని, అదేవిధంగా టీటీడీ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, ఎస్సీ, ఎస్టీ వాడల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరినట్లు వారు తెలిపారు.

## టీడీపీ శిక్షణ కార్యక్రమంలో పార్టీ బాధ్యులు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ శిక్షణా కార్యక్రమాల్లో డివిజన్ నుంచి పలువురు నాయకులు పాల్గన్నారు. కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాల అధ్యక్షులు, పారట్ఈ ప్రధాన కార్యదర్శులు, జిల్లా బాద్యులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన శిక్షనా కార్యక్రమంలో చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిఆర్ సి అమలు సహా ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని ఎస్టియు యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ పాంప్లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, విద్యా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం స్టేట్ టీచర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ ఎస్టియు చేపట్టనున్న దశలవారీ ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన పాంప్లెట్‌ను బుధవారం శ్రీకాళహస్తిలో విడుదల చేశారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు వి సుధాకర్ యాదవ్ జిల్లాలో అన్ని మండలాలు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి. పే రివిజన్ కమిషన్ ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి అమలులో జరుగుతున్న జాప్యం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 125 రోజులు క్యాజువల్ లీవ్ అంశం, పెండింగ్ డిఎ బకాయిలు, పెన్షన్ సమస్యలు, ప్రమోషన్లు, బదిలీలు జాప్యం, ఉపాధ్యాయులపై మోపుతున్న అనవసర పరిపాలనా పనులు వెంటనే తొలగించాలని యూనియన్ డిమాండ్ చేసింది. ఈ అన్ని డిమాండ్లతో పాటు ఉద్యమ కార్యాచరణ తేదీలు, ప్రదేశాలను ప్రకటించారు. ఈ నెల 30న తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన, ఫిబ్రవరి 10 తేదీ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా, ఫిబ్రవరి 25 వతేదీ విజయవాడలో రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.



## అధికారుల నిర్లక్ష్యం...విద్యార్థులకు శాపం

**– ఎస్వీయూ ఈ బ్లాక్‌లో నీళ్ళు లేక విద్యార్థులు నరకయాతన**

**– కలుషిత నీటితో స్నానాలుబాధాకరం : ఏఐఎస్ఎఫ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పుట్టిన ఊరును తల్లిదండ్రులను విడిచి ఉన్నత విద్యకై రాయలసీమకే తలమానికమైన ఎస్వీయూలో విద్యను అభ్యసించేందుకు సుదూర ప్రాంతాల విద్యార్థులు అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. ఎస్వీయూలోని ఈ బ్లాక్ వసతి గృహంలో గత రెండు రోజులుగా మంచి నీళ్లు లేక విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ వర్సిటీ ఇంచార్జి చిన్న ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ వసతి భవనాలలో నీటి వసతులు లేక అధికారుల నిర్లక్ష్యం వారికి శాపంగా మారిందని, పలు మార్లు హాస్టల్ అధికారులకు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కళాశాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని, పక్క హాస్టలకు వెళ్లడమో లేదా హాస్టల్ ట్యాంక్‌లో అడుగున మిగిలి ఉన్న కలుషిత నీటితో స్నానాలు అచరించాల్సిన దుర్భర పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. కలుషిత నీటిని వినియోగించడం ద్వారా అనేక చర్మవ్యాధులు బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో విద్యార్థుల సౌకర్యాలపై పట్టించుకునే నాదుడు కరువయ్యారాని వాపోయారు. అధికారులు చొరవ తీసుకొని ఇప్పటికైనా హాస్టల్ వసతి భవనం నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ బ్లాక్ విద్యార్థులందరితో కలసి వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఆదుడు కరువయ్యాడని వాపోయారు.

## కుప్పం రూరల్‌లో పశు ఆరోగ్య శిబిరం



**కుప్పం, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం కుప్పం రూరల్ మండలం మంకలదొడ్డి పంచాయతీ శెట్టిగానిగుట్ట గ్రామంలో రైతులు, పశుపోషకుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పశు ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి.కె.ఎం ఉడా చైర్మన్ డా. బి.ఆర్. సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిబిరంలో పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన టీకాలు వేసి, పురుగుల నివారణ చర్యలు చేపట్టారు.అలాగే పశువులకు వచ్చే వ్యాధులు, సమతుల్య పోషణ, సరైన సంరక్షణపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. పశువులకు అవసరమైన ఔషధాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరం రైతులు, పశుపోషకులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పశు వైద్యాధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెందనకుప్పం బాబు, నాయకులు కదిరిప్ప, ప్రమోద్, రైతులు, పశు వైద్య అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యపాలెం గ్రామంలో రెండు ఇళ్ళల్లో చోరీ

- శ్రీనివాసులు ఇంట్లో సుమారు రు.1.50లక్షలు నగదు మాయయం
- లబోదిబోమని విలపిస్తున్న శ్రీనివాసులు కుటుంబ సభ్యులు
- మరో ఇంట్లో కూడా చోరీ చేసిన దుండగులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు




**దొరవారి సత్రం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అయ్యపాలెం గ్రామంలో రెండు ఇండ్లలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపులు పగల కొట్టి లోపలికి ప్రవేశించి లోపల ఉన్న బీరువాలను పగలకొట్టి అందులో ఉన్న దుస్తులను మరియు పొలాల కాగితాలను చల్లా చదురుగా పడవేసి అందులో ఉన్న నగదును దోచుకెళ్లారు. మొదటిగా గ్రామానికి చెందిన చేవూరు శ్రీనివాసులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగల కొట్టి అందులో ఉన్న సుమారు ఒకటిన్నర లక్ష రూపాయల నగదు ను ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. బాధితులు వివరాల మేరకు బుధవారం ఉదయం పొలాల్లో వరి పైరుకు మందులు చల్లెందుకు వెళ్ళామని తిరిగి మూడు గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాను పగలగొట్టి అందులో ఉన్న ఒకటిన్నర లక్ష రూపాయలను దొంగలు దోచుకెళ్ళారని తెలిపారు. శ్రీనివాసులు ఇంటి వెనకాల ఉన్న మాయారి బాబు ఇంటి తలుపులు పగలగొట్టి అక్కడ కూడా దోచుకెళ్లారని ఆ ఇంటి యజమాని ఉద్యోగం రీత్యా కంపెనీకి వెళ్లడంతో ఈ ఘోరం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయం కొరకు దాచుకున్న డబ్బులను దొంగలు దోచుకుని వెళ్లడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమని విలపించారు. అయితే పోలిరెడ్డి పాలెం రైల్వే స్టేషన్ గేటు ముందర ఉదయం నుండి ఒక రెడ్ కలర్ బైకు ఉండగా అక్కడ ఒక మనిషి ఉండడంతో అతనిని గ్రామానికి చెందిన తుమ్మ శివయ్య అనే వ్యక్తి ఎవరని ప్రశ్నించగా మేము రైల్వే సిబ్బందిమని అనడంతో అతను వెళ్ళిపోయిన తర్వాత ఈ నిందితుడు ఈ అగత్యానికి పాల్పడినట్లు తెలిపారు. వెంటనే దొరవారిసత్రం పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి క్లూస్ టీం ను పిలిపించి కేసును దర్యాప్తు చేస్తామని నిందితులను వెంటనే పట్టుకుంటామని బాధితులకు తెలిపారు.

## వ్యాపారం నైపుణ్యాలపై అవగాహన శిబిరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఇంజనీరింగ్ టెక్నాలజీ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులలో వ్యాపార నైపుణ్యాలు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ఎంట్రప్రెన్యూర్?షిప్ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ టెక్నాలజీ పాఠశాలలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి మహిళా వర్సిటీ క్యాంపస్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ స్వాతి ముఖ్యఅతిథిగా, లోన్ పాయింట్ హెడ్ చీఫ్ మేనేజర్ మహమ్మద్ అలీ నగూరి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడారు. వ్యాపార రంగ ప్రాముఖ్యతలో స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలకు అందుబాటులోని ఆర్థిక విషయాలను వివరించారు. ఈ శిబిరంలో మహిళా వ్యాపార సహాయక వ్యవస్థలు, ఇన్క్యుబేషన్ సదుపాయాలు, నవోత్తేజ వ్యవస్థలపై వివిధ సెషన్లు నిర్వహించారు. అధ్యాపకులు నిపుణుల ప్రసంగాలు అందించగా, అనంతరం టెక్నాలజీ బిజినెస్ ఇన్క్యుబేటర్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ టెక్నాలజీ పాఠశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి మల్లికార్జున, ఈడి-సెల్ సమన్వయకర్త డా.ఎం.గిరి కుమారి పాల్గొన్నారు.

## ముగిసిన రాజ్యశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయల చెరువు సమీపంలోని శ్రీ శక్తి పీఠంలో నిర్వహిస్తున్న రాజ్యశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిసాయి. పీఠాధీశ్వరిరమ్యానంద భారతి అమ్మవారికి వివిధ రకాల సుగంధ భరిమల ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు అనంతరం నూతన వస్త్రాలు పలు రకాల పుష్పాలతో అమ్మవారిని సుందరంగా తీర్చిదిద్దారు పీఠం ఆవరణలో వెలసిన యాగశాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దొంగలు పడ్డారు.. దోచుకుపోయారు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలో పంట పొలాల్లో రాత్రివేళ అంతలోని రైతులు ఆదమరిచిన వేళ అదును చూసి మండలంలోని టెంకాయ తోపు వద్ద ఈనెల 24వ తేదీన పొలాల్లో దొంగలు పడ్డారు. అదేవిధంగా మండలంలో చిల్లకూరు, పెళ్లకూరు, కానూరు గ్రామాలలో వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు, సర్వీస్ ట్రాన్స్ఫార్మర్‌లోని రాగి వైర్ దోచుకు వెళ్లడంతో రైతులంతా లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తున్నారు. నేడో రేపో, వరి బిర్రు పొట్ట మీద పాలు పోసుకునే దశలో నీటి సరఫరా అందించే మోటర్లు దొంగలు పడి దొంగలించకపోవడంతో ఏమి చేయాలో తెలియక సందిగ్ధంలో పడ్డారు. భారీ స్థాయిలో మండలంలో మోటర్లు దొంగతనానికి గురికావడం ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని అన్నదాతలు వాపోతున్నారు. వేల రూపాయలు అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టి ఎలా బతకాలని ఆందోళనలో రైతన్నలు ఉన్నారు. తిరిగి మరలా ట్రాన్స్ఫార్మర్ పొందేందుకు విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు సహకరించాలని కోరుతున్నారు. రైతులంతా పెళ్లకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తున్నారు. ఎస్సై దారం. ఆదిలక్ష్మి రైతులకు న్యాయం చేస్తామని, దొంగలను త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇస్తున్నారు.

## క్రమశిక్షణతోనే విద్యార్థులు ఉన్నతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, క్రమశిక్షణ, నైతిక విలువలతోనే విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని ఎస్ డి హెచ్ఆర్ కళాశాల చైర్మన్ డి.వి.ఎస్.చక్రవర్తి రెడ్డి తెలిపారు. కచ్చపి ఆడిటోరియంలో ఎస్‌డిహెచ్ఆర్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్ ఫంక్షన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ చక్రవర్తి రెడ్డి, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నారాయణరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఫేర్వెల్ ఫంక్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డి.వి.ఎస్. చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలి అన్నారు. భవిష్యత్తులో ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రొఫెసర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జీవన విధానమే నిజమైన విజయం అని, లక్ష్యసాధన దిశగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆరోగ్య వైద్య శిబిరం



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా సందు బుధవారం ఉదయం 10 గంటలకు ఎం వి ఐ సుప్రియ ఆధ్వర్యంలో ఆటో, లారీ, స్కూల్ బస్సు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు ఉచిత కంటి ఆరోగ్య వైద్య శిబిరము 37వ జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం వి ఐ మాట్లాడుతూ డ్రైవర్లు కంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటేనే డ్రైవింగ్ చేయగలుగుతారన్నారు.

## సత్వర సేవలే ఎంఎన్‌వి కేర్ యాప్ లక్ష్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజలకు డిజిటల్ పద్ధతిలో అత్యాధునికమైన సత్వర సేవలు అందించడమే లక్ష్యంగా 'ఎంఎన్ వి కేర్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఎంఎన్వీ సొల్యూషన్స్ ఎండీ ఎం.ఎన్.వెంకటేష్ తెలిపారు. అశోక్ నగర్ లోని ఎంఎన్వీ సొల్యూషన్స్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎన్వీ కేర్ యాప్ ను బీఎస్ఎన్ఎల్ డీజీఎం వెంకోబారావుచే బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెట్వర్కింగ్, సెక్యూరిటీ సిస్టమ్స్, కంప్యూటర్ అండ్ లాప్టాప్ సర్వీసెస్ వంటి వెబ్ డిజైనింగ్, ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో అగ్రగామిగానున్న తమ ఎంఎన్వీ సొల్యూషన్స్ తమ సంస్థ వేగవంతమైన సేవలను కస్టమర్లకు అందించే ధ్యేయంతో మానిటరింగ్ అప్లికేషన్ 'ఎంఎన్వీ కేర్' ను గూగుల్ ప్లే స్టోర్లో అధికారంగా విడుదల చేసినట్లు తెలిపారు. ఈ యాప్ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవడమేకాక వినియోగదారులు తమ సర్వీసు ఫిర్యాదులను నమోదు చేసుకుని, వాటి ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు లైవ్ స్టేటస్లో పర్యవేక్షించుకునే సౌలభ్యం ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ మెషన్స్, ఇంటర్ కామ్(ఇపిబిఎక్స్,ఐపిబిఎక్స్) వాటితో పాటు ఇతర ఐటీ హార్డ్వేర్ వినియోగించే వారికి ఎంఎన్వీ కేర్ ఒక వన్‌స్టే పరిష్కారంగా పని చేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా తక్షణ ఫిర్యాదు నమోదు, ఫోన్ కాల్స్ చేసే అవసరం లేకుండా యాప్ ద్వారా నేరుగా ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా స్మార్ట్ నోటిఫికేషన్లు, సర్వీస్ అప్డేట్స్, కొత్త ఆఫర్లు గురించి వెంటనే సమాచారం అందుతుందని తెలిపారు. ఈ ఎంఎన్వీ కేర్ యాప్ ప్రస్తుతం గూగుల్ స్టోర్లో ఉచితంగా లభిస్తుందని, ఆండారాయిడ్ యూజర్లు క్రింది లింక్ ద్వారా యాప్ ను డౌన్లోడ్ చేసుకొని తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సోషల్ మీడియా కన్వీనర్ పాత్ర అత్యంత కీలకం - మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త ఎన్. వెంకటే గౌడ ఆధ్వ ర్యంలో ని గంగవరం మండలం వైఎస్ఆర్సీపీ సంస్థాగత నిర్మాణ సమా వేశం నిర్వహించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలకు వైఎస్ఆర్పి తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. పంచాయతీలు యూనిట్ గా గ్రామ కమిటీ నియామకాలు చేపట్టాలి. రానున్న రోజుల్లో గ్రామ కమిటీలు క్రియాశీలకం అన్నారు. గ్రామ కమిటీలో 15 మంది సభ్యులతో పాటు,7 అనుబంధ కమిటీల్లో 9 మంది సభ్యులను నియమించడం జరుగుతుందన్నారు. కమిటీల్లో సోషల్ మీడియా కన్వీనర్ పాత్ర అత్యంత కీలకం అన్నారు. ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు. ఇలా మొత్తంగా ఒక్కో పంచాయతీలో 70 నుంచి 100 మంది వరకు అవకాశం కల్పిస్తారు. ఫిబ్రవరి 04 లోగా గ్రామ కమిటీల ఎంపిక పూర్తి చేయాలి. రెండు పంచాయతీలకు ఒక కో ఆర్డినేటర్ ను నియమించాలి. కార్యక్రమంలో చలపతి రెడ్డి, గిరి రాజారెడ్డి, ప్రహ్లాద, భాస్కర్ రెడ్డి, తోపాటు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బొజ్జల నివాసంలో మాజీ స్పీకర్ ప్రతిభా భారతి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ ప్రతిభా భారతి ఎం.ఎల్.సి గ్రీష్మ మర్యాదపూర్వకంగా బొజ్జల నివాసానికి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ బొజ్జల రిషిత రెడ్డి, స్వాగతం పలకడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం గర్వకారణమైన, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తి కలంకారీ చీరను వారికి బహుకరించి సాదరంగా సత్కరించడం జరిగింది. నాన్న స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి మంత్రిగా, ప్రతిభా భారతి స్పీకర్?గా ఉన్న నాటి రాజకీయ విశేషాలను, మా కుటుంబా లు మధ్య ఉన్న దశాబ్దాల ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. నేటి యువతరం ప్రతినిధులుగా నేను, గ్రీష్మ అదే స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుకు సాగాలని వారు ఆశీర్వదించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. సీనియర్ నాయకులు అనుభవం మాకు ఎప్పుడూ మార్గదర్శకం అని తెలిపారు.

## రైతులకు సబ్సిడీపై టార్పాలిన్ల పంపిణీ ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆశీస్సులతో, కూటమి ప్రభుత్వ ఆధ్వ ర్యంలో కుప్పం నియోజక వర్గంలోని రైతులకు సబ్సిడీ ద్వారా టార్పాలిన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం గుడుపల్లి మండల కేంద్రంలో ఏఎంసి చైర్మన్ జిఎం రాజు ఆధ్వర్యంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా టార్పాలిన్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా రైతులకు టార్పాలిన్లు అందజేశారు. గుడిపల్లి మండలానికి 1570, కుప్పం మండలానికి 1763, శాంతీపురం మండలానికి 1570, రామకుప్పం మండలానికి 1570 టార్పాలిన్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రైతుల అభ్యున్నతికి ఎంతగానో సహకరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను తీసుకు రావడం జరిగిందన్నారు. వాటితోపాటు నేడు పంపిణీ చేస్తున్న టార్పాలిన్ల 8 మీటర్ల పొడువు, 6 మీటర్ల వెడల్పు ఉండగా, ఒక్క టార్పాలిన్ పూర్తి ధర రూ.2410 ఉంటుందన్నారు. ఐతే రైతుల సౌకర్యార్థం వాటిని ప్రభుత్వ సబ్సిడీగా 50 శాతం రాయితీ వర్తింపజేయడంతో రైతులు కేవలం రూ.1205 మాత్రమే చెల్లించి టార్పాలిన్ పొందవచ్చని తెలిపారు. ఈ టార్పాలిన్లు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని, అవసరం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు బాబు నాయుడు, చంద్రశేఖర్, సుబ్రమణి, తదితరులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అయ్యపాలెం గ్రామంలో రెండు ఇళ్ళల్లో చోరీ

**శ్రీనివాసులు ఇంట్లో సుమారు రు.1.50లక్షలు నగదు మాయం**
**లబోదిబోమని విలపిస్తున్న శ్రీనివాసులు కుటుంబ సభ్యులు**
**మరో ఇంట్లో కూడా చోరీ చేసిన దుండగులు**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**





**దొరవారి సత్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అయ్యపాలెం గ్రామంలో రెండు ఇండ్లలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపులు పగల కొట్టి లోపలికి ప్రవేశించి లోపల ఉన్న బీరువాలను పగలకొట్టి అందులో ఉన్న దుస్తులను మరియు పొలాల కాగితాలను చల్లా చదురుగా పడవేసి అందులో ఉన్న నగదును దోచుకెళ్లారు. మొదటిగా గ్రామానికి చెందిన చేవూరు శ్రీనివాసులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగల కొట్టి అందులో ఉన్న సుమారు ఒకటిన్నర లక్ష రూపాయల నగదు ను ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. బాధితులు వివరాల మేరకు బుధవారం ఉదయం పొలాల్లో వరి పైరుకు మందులు చల్లెందుకు వెళ్ళామని తిరిగి మూడు గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాను పగలగొట్టి అందులో ఉన్న ఒకటిన్నర లక్ష రూపాయలను దొంగలు దోచుకెళ్ళారని తెలిపారు. శ్రీనివాసులు ఇంటి వెనకాల ఉన్న మాయారి బాబు ఇంటి తలుపులు పగలగొట్టి అక్కడ కూడా దోచుకెళ్లారని ఆ ఇంటి యజమాని ఉద్యోగం రీత్యా కంపెనీకి వెళ్లడంతో ఈ ఘోరం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వ్యవసాయం కొరకు దాచుకున్న డబ్బులను దొంగలు దోచుకుని వెళ్లడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమని వెలపించారు. అయితే పోలిరెడ్డి పాలెం రైల్వే స్టేషన్ గేటు ముందర ఉదయం నుండి ఒక రెడ్ కలర్ బైకు ఉండగా అక్కడ ఒక మనిషి ఉండడంతో అతనిని గ్రామానికి చెందిన తుమ్మ శివయ్య అనే వ్యక్తి ఎవరని ప్రశ్నించగా మేము రైల్వే సిబ్బందిమని అనడంతో అతను వెళ్ళిపోయిన తర్వాత ఈ నిందితుడు ఈ అగత్యానికి పాల్పడినట్లు తెలిపారు. వెంటనే దొరవారిసత్రం పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి క్లూస్ టీం ను పిలిపించి కేసును దర్యాప్తు చేస్తామని నిందితులను వెంటనే పట్టుకుంటామని బాధితులకు తెలిపారు.

# అర్జున అవార్డు గ్రహీతకు గ్రూప్1 ఉద్యోగం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** అంతర్జాతీయ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత ఎర్రజి జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం మంజూరు శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఈ మేరకు బుధవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో గ్రూప్-1 ఉద్యోగంతో పాటు విశాఖపట్నంలో 500 గజాల ఇంటి స్థలం మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడల పట్ల దూర దృష్టితో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శాప్ కలసి సంక్షేమ అభివృద్ధికి ప్రాధాన్యతిస్తూ నిరంతరం క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. క్రీడాకారులు దేశానికి, రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఎర్రజి జ్యోతికి పెద్ద అన్నయ్యలా అండగా నిలిచి ప్రతి దశలో ప్రోత్సహించిన ఐటీ, హెచ్ఆర్డి శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్రీడాకారులకు శాప్ అండగా ఉంటాయని మరోసారి స్పష్టమైందన్నారు. ఈ సందర్భంగా ఎర్రజి జ్యోతికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర క్యాబినెట్ సభ్యులందరికీ శాప్ చైర్మన్ రవినాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# టీటీడీ ఆలయాల అభివృద్ధిని సమీక్షించండి

### టిటిడి ఈఓ, జేఈఓలకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి

**బిఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలోని టిటిడి ఆలయాల అభివృద్ధిని సమీక్షించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టిటిడి ఈఓ అశోక్ సింఘాల్, జేఈఓ శరత్ కుమార్ లను కోరారు.బుధవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ భవనానికి చేరుకొని కొత్తగా భాద్యతలు స్వీకరించిన జేఈఓ శరత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణవనం, నాగలాపురం లలో టిటిడి ఆలయాలు ఉన్నాయని, సత్యవేడులో టిటిడి కల్యాణ మండపం నిర్మాణంలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కేవిబి పురం లో కొత్తగా టిటిడి కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే నియోజకవర్గంలో పర్యటించి ఆలయాలను సందర్శించాలని ఎమ్మెల్యే ఆదిమూలం జేఈఓ శరత్ కుమార్ ను ఆహ్వానించారు.ఈఓ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా ఆయనతో ఎమ్మెల్యే మాట్లాడి నియోజకవర్గానికి ఆహ్వానించారు.తన వినతులకు ఈఓ, జేఈఓలు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.



# ఘనంగా ప్రారంభమైన పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్

**విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు అత్యంత కీలకం : పలువురు వక్తలు**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025-26 బుధవారం కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్వీయూ రీజియన్ ఆర్జేడి నిమ్మల కుమార్ ప్రియ, ఏయూ రీజియన్ ఆర్జేడి రామచంద్రరావు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు అత్యంత కీలకమని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పాల్గొని రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటుకోవాలి సూచించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా ప్రారంభమైన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో విద్యార్థుల ప్రదర్శించిన నృత్య కళాకండాలు వీక్షకులను అలరించాయి.



తొలిరోజు క్రీడలలో భాగంగా బాల్ బ్యాడ్మింటన్, కబడీ, లాంగ్, హైజంప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం చైర్మన్ వరప్రసాద్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శేఖర్, అకడమిక్స్ డిడి బ్రహ్మ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కమల బాషా, నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ధ్వారకనాథ్‌రెడ్డి, పీడీ రాజీవ్, రాష్ట్ర కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వరప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, దూది శివ, శింగాలగుంట చందు, వినోద్ రాయల్, అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, ఆముదాల వెంకటేష్, గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు రుద్ర కిషోర్, హెచ్ డిసి సభ్యులు మునస్వామి, రాజేష్ ఆచ్చారి, కొండా రాజ్ మోహన్, రమేష్ నాయుడు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 1500మంది క్రీడాకారులు, 15 మంది కేంద్రకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడల పోటీలలో మెరిసిన చిట్టమూరు చిన్నారి ధువాని



**చిట్టమూరు మేజర్ న్యూస్** సోమవారం హర్యానాలో నిర్వహించిన జాతీయస్థాయి క్రీడల పోటీలలో సబ్ జూనియర్ ఛాంపియన్ షిప్ స్నూకర్ పోటీలలో చిట్టమూరు చిన్నారి కట్టు బోయిన ధువాని ప్రతిభ చాటింది. పోటీల్లో అద్భుతంగా రాణించి కాంస్య పథకాన్ని కైవసం చేసుకుంది. చిట్టమూరు మండలం అనగోల్లపాలెం గ్రామానికి చెందిన కట్టుబడిన జయచంద్ర,జ్యోతిల కుమార్తె ధువాని తమిళనాడు పొన్నేరి వెలమ్మాల్ విద్యాలయంలో 9వ తరగతి చదువుతోంది.కోచ్ శ్రీహరి హెరైన్,ఎస్ సూర్యనారాయణల సారథ్యంలో శిక్షణ పొందిన ధువాని డిసెంబర్ లో తమిళనాడు రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండవ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైంది.ఆ మేరకు జాతీయస్థాయి క్రీడల్లోనూ రాణించి కాంస్య పథకాన్ని సాధించడంపై పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో రెండవ స్థానం,జాతీయ స్థాయి పోటీల్లో ఆరవ స్థానం సంపాదించి అత్యుత్తమ ప్రతిభతో ప్రశంసలందుకుని బిఎస్ఎఫ్ఐ అధికారుల చేతులు మీదుగా కాంస్య పథకాన్ని అందుకోవడం గర్వకారణమని చిట్టమూరు మండలం కోగిలికి చెందిన మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్,షేక్ అబ్దుల్ రెహమాన్ లు ధువానికి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# గ్రూప్-2లో మెరిసిన జిల్లా వాసులు





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో 2023లో ఏపీపీఎస్సీ నిర్వహించిన గూప్-2 పరీక్షల తుది ఫలితాలు మంగళవారం అర్ధరాత్రి విడుదల చేశారు. ఇందులో తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం కలత్తూరు గ్రామానికి చెందిన కే గుణశేఖర్ గ్రూప్-2లో ప్రతిభ చూపి సచివాలయ హెచ్ఐడీగా ఎంపికయ్యారు. అలాగే ఎస్వీయూ జాగ్రఫీ విభాగం పరిశోధక విద్యార్థి సుమంత్ కుమార్ గ్రూప్-2లో విజయం సాధించి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వీరు గ్రూప్-2లో విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామప్రజలు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 7న శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం జరుగనుంది. ఫిబ్రవరి 04వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు.ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు** : ఫిబ్రవరి 8వ తేదీ ఉదయం ధ్వజారోహణం (ఉ.6.05 గంటలకు - మకర లగ్నం), పల్లకీ సేవ (ఉ.7 నుండి 9 గంటల వరకు) రాత్రి - - హంస వాహనం. 9వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి -- చంద్రప్రభ వాహనం 10వ తేదీ ఉదయం -- భూత వాహనం, రాత్రి -- సింహ వాహనం, 11వ తేదీ ఉదయం -- మకర వాహనం, రాత్రి శేష వాహనం,12వ తేదీ ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి - - అధికారనంది వాహనం, 13వతేదీ ఉదయం వ్యాఘ్ర వాహనం, రాత్రి గజ వాహనం, 14వ తేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి -- అశ్వ వాహనం 15వ తేదీ ఉదయం రథోత్సవం (భోగితేరు), రాత్రి నందివాహనం, 16వ తేదీ ఉదయం -- పురుషామృగవాహనం (ఉ.8 నుండి 10 గంటల వరకు) సాయంత్రం -- శివపార్వతుల కల్యాణోత్సవం (సా.6 నుండి రాత్రి 7.30 గంటల వరకు) రాత్రి -- తిరుచ్చి ఉత్సవం (రా.8 నుండి 10 గంటల వరకు) 17వ తేదీ ఉదయం - సూర్యప్రభ వాహనంపై నటరాజస్వామివారు (ఉ.6.30 నుండి 9 గంటల వరకు), త్రిశూలస్నానం (ఉ.9 నుండి 10.30 గంటల వరకు) సాయంత్రం -- ధ్వజావరోహణం (సా.6 నుండి రాత్రి 7.30 గంటల వరకు), రాత్రి -- రావణాసుర వాహనం (రా.8 నుండి 10 గంటల వరకు) ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

# శిక్షణలో ఉన్న పిల్లల పురోగతిపై ఛార్ట్‌లు రూపొందించండి

## టిటిడి జేఈవో (వైద్య, విద్య) డా. ఎ. శరత్

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర శ్రవణం సంస్థలో శిక్షణ పొందుతున్న చిన్నారుల పురోగతి దశలపై ఛార్ట్ లు రూపొందించాలని టిటిడి జేఈవో (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్) డా. ఎ. శరత్ అధికారులకు సూచించారు. శ్రవణం ప్రాంగణాన్ని బుధవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, వినికిడి లోపం గల పిల్లలు శ్రవణంలో చేరగానే వీడియో రికార్డ్ చేసి, తదుపరి శిక్షణ, శిక్షణ అనంతరం వెలుపలికి వెళ్లే అంశాలను వీడియో తీసి పిల్లల సంరక్షకులకు ఇస్తే వారిలో మరింత ఆనందం కన్పిస్తుందని ఆయన అధికారులకు సూచించారు. 0 - 5 వయసు పిల్లలకు శిక్షణలో వివిధ దశల పురోగతి కనిపించేలా శ్రవణం ప్రాంగణంలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవారి దీవెనలతో శ్రవణం సంస్థ నడుస్తోందని వారికి ఆధునిక పద్ధతుల ద్వారా మరింత ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సూచనలతో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముందుగా శ్రవణంలో పిల్లలకు శిక్షణ, ఏర్పాట్లు, సదుపాయాలను ఆయన పరిశీలించారు. శిక్షణలో ఉన్న పిల్లలతో ముచ్చటించారు. పిల్లలకు బోధిస్తున్న బోధనా పద్ధతులను దగ్గరుండి పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మరింత సరళమైన పద్ధతుల ద్వారా శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు. శ్రవణంలో చేరక పిల్లల మాటల ఉచ్చరణ, మాటలను అర్థం చేసుకునే సామర్థ్యంలో పురోగతి ఉందా అని తెలుసుకున్నారు. పిల్లలకు శిక్షణ చాలా బావుందని వారి తల్లులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తరగతి గదులలో ఆధునిక వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డే స్కాలర్ పిల్లలకు మధ్యాహ్న భోజనం సదుపాయం, శిక్షణ పూర్తి అయ్యాక ఆధునిక వినికిడి పరికరాలు అందించే అంశం, మెరుగైన బోధనాంశాలు, బోధనా పద్ధతులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్, పాఠ్యాంశాలు తదితర అంశాలపై డిఈవో టి. వెంకట సునీల్ టిటిడి జేఈవోకు నివేదించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఈలు వెంకటేశ్వర్లు, మనోహరం, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, శ్రవణం ప్రాజెక్ట్ ఏఈవో అమ్ములు, డిఈ సరస్వతి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐ కు ఉత్తమ అవార్డు

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ గా పని చేస్తున్న సుబ్బరాయుడుకు రిపబ్లిక్ డే పురస్కారాల్లో భాగంగా ఆయన చేసిన సేవలకు గాను ఎస్ పి సోమవారం ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రమును అందించారు. ఆయన్ను పోలీస్ సిబ్బంది పట్టణ ప్రజలు అభినందించారు.



# చిరుధాన్యాలతో అల్పాహారం తయారీపై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు మహిళల స్వయం ఉపాధి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ డా.ఫర్జానా అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ, మహిళా అధ్యయన కేంద్రం, డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్, నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారిత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మహిళా ప్రాంగణంలోని మహిళలకు చిరుధాన్యాలతో స్నాక్స్ తయారీ అమ్మకాలు అనే అంశంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పోషక విలువలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిన చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన అవసరమని పేర్కొన్నారు. నేటి నుంచి 15 రోజులు పాటు జరిగే ఈ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసోసియేట్ డా.కోన ప్రభ మాట్లాడుతూ అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా వయసుతో సంబంధం లేకుండా అనేక మంది బిపి, షుగర్, థైరాయిడ్, గుండె సంబంధిత వ్యాధులు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. మన పూర్వీకులు చిరుధాన్యాలతో తయారైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించారని, ఫైబర్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు వంటి పోషకాలు సంవృద్ధిగా చిరుధాన్యాలను రోజూవారీ ఆహారంలో భాగంగా అలవార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం రాగులు సజ్జలు, జొన్నలు, అరికలు, కొర్రలు సామలు వంటి చిరుధాన్యాలతో వివిధ రకాల స్నాక్స్ తయారీ విధానాలపై శిక్షణ అందించారు. మార్కెట్లో వీటికి డిమాండ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, ధర నిర్ణయం విక్రయ విధానాలపై కూడా అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణకు హోం సైన్స్ విభాగానికి చెందిన పూజశ్రీ, పావని మహిళా ప్రాంగణ సిబ్బంది, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డా. ఇంద్రాణి, ఆఫీస్ అసిస్టెంట్ డా.సుచరిత మహిళా ప్రాంగణ మహిళలు పాల్గొన్నారు.




# పేరంటాల పేర్ని నాని - నోరు అదుపులో పెట్టుకో - టీడీపీ నేత డా.ఉమేష్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** యథా జగన్ - తథా పేర్ని అన్నట్లు ఎదుటివారి పట్ల అనైతిక చర్యలకు పాల్పడుతూ సభ్యతా సంస్కారం లేకుండా చంద్రబాబు నాయుడుతో పాటు ఇతర ఎన్డీయే కూటమి నాయకులపై బజారు మాటలతో నోరు పారేసుకుంటున్న వైసిపికి చెందిన మాజీ మంత్రి పేరంటాల పేర్ని నానిని నోరు అదుపులో పెట్టుకోమని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హెచ్చరించారు. నిన్నటి రోజు ఏలూరు జిల్లాలో వైయస్సార్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పేర్ని నాని చంద్రబాబు నాయుడు గురించి, పవన్ కల్యాణ్ , ఇతర బిజెపి నాయకుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి, వారి వ్యక్తిగత మర్యాద లకు భంగం కలిగించే విధంగా అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తూ, పేర్ని నాని వ్యక్తిగత ప్రవర్తన సరిచేయడానికి చట్టపరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. రోడ్డున అయితే ఒకటో రెండో పెట్టుకోవచ్చు చంద్రబాబు నాయుడు బొమ్మను తమ గుండెల్లో పదిల పరచుకొని నిత్యం స్మరిస్తున్నవారు ఒక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఉన్నారని, మంద బుద్ధి కలిగిన పేర్ని లాంటి వారికి చంద్రబాబు నాయుడు మహోన్నత వ్యక్తిత్వం గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు. కోట్లాదిమంది వెంకన్న భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, పవిత్ర ప్రసాదంగా భావించే 20 కోట్ల లడ్డూల్లో నెయ్యి పేరుతో కెమికల్స్ కలిపేయించిన నాటి వైసిపి దొంగల ముఠాకు అన్ని రకాల అండదండలు అందించిన జగన్ రెడ్డికి. హిందూ మతం అంటే ద్వేషం, హిందువులంటే నిలువెల్లా కోపం కారణంగానే హిందువులు మనోభావాలను దెబ్బ తీసే విధంగా అతని బృందం మహా పాపానికి పాల్పడినది అసత్యం అని పేర్ని బుకాయించడం చూస్తే, అతని మానసిక ఆరోగ్య పరిస్థితిపై అనుమానం కలుగుతోందని తెలిపారు. శ్రీవారి పవిత్ర ప్రసాదం 20 కోట్ల లడ్డూలు కల్తీ చేసారని, స్వయంగా సుప్రీం కోర్టు నియమించిన సిబిఐ సిట్ ధృవీకరించింది.. అయినా కూడా సిగ్గు లేకుండా, లడ్డూ కల్తీ కాలేదని, వాళ్లకు వాళ్లే ప్రకటించుకుని వైసీపీ బ్యాచ్ ఎదుటివారి పై నోరు పారేస్తూ అడ్డదిడ్డంగా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి మణి, గంగనపల్లి రమేష్, సులేమాన్, గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ అవార్డు గ్రహీతకు సత్కారం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఉత్తమ అవార్డు గ్రహీత కోదండరామిరెడ్డికి వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షుడు మోహన మురళి బుధవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెదురుకుప్పం పంచాయతీ అభివృద్ధి అధికారిగా అరగొండ కోదండరామిరెడ్డి ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా అవార్డును చిత్తూర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌చే ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, జయరాం రాయల్, ముని చంద్రారెడ్డి, జయరామయ్య, చంద్రశేఖర్, గాంధీ, విక్కీ, రాజేంద్ర, వెంకటేష్, లోక, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చేసిన సేవకు గుర్తింపు- బాస్

**పలమనేరు మేజర్ న్యూస్ :** స్థానిక బీజేసీ కళ్యాణమండపంలో జరిగిన 15వ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికలు అందించడంలో ప్రధాన భూమిక పోషించిన మాజీ గంగమ్మ గుడి ఛైర్మన్ నరేష్ కు స్నేహితులు ఆయనకు సేవ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ... బాస్ 15వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలో ఉన్న బలిజకులస్తులకు ఆహ్వాన పత్రికతో పాటు క్యాలెండర్ ను కూడా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ బలిజ కులస్తులు ఐక్యమత్యంతో అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటీశ్వరులు, పుష్పాల వెంకటేశ్వర్లు, డాక్టర్ జనార్దన్, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

